# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 19 ఆదివారం , ఫిబ్రవరి 15, 2026 , పేజీలు -08 వెల : 2 /-



vaarthapatrika.com

విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అక్షర రూపం దాల్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే వార్తపత్రిక జాతీయదినపత్రిక స్వాగతం పలుకుతుంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వార్తపత్రికలో, జిల్లాల బ్యూరోలు, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లా, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్
9490617567






తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు

మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష

ఆయారామ్ గయారామ్‌ల హడావిడి


సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపల్లి కౌన్సిలర్లు

## హంగ్ మున్సిపాలిటీలపై
# కాంగ్రెస్ నజర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. మిగతా2లో...

## ఉన్నంతలో మెరుగైన బడ్జెట్
# అందించాం

● ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ ● అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ ● బడ్జెట్‌పై సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు



**అమరావతి,ఫిబ్రవరి 14 :** ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ మిగతా2లో...

## దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో
# పడేస్తుంది

ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!

అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు

ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు మిగతా2లో...

## అమెరికా ఒప్పందంతో
# రైతులకు తీవ్ర నష్టం

● వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారు ● ఒప్పందంపై భ్రమలు కల్పిస్తున్న ప్రధాని మోదీ ● కాంగ్రెస్ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు మిగతా2లో...

## కరీంనగర్ మేయర్ పీఠం
# బిజెపిదే

కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం

ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు

కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం మిగతా2లో...



## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే

అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం

మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. మిగతా2లో...

## ఎక్స్ అఫీషియో సభ్యులకు
# ఓటు హక్కు




- రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం–2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. మిగతా2లో...

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు
# కేబినేట్ ఆమోదం

● అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం

● ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్ –నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ మిగతా2లో...

# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది.

ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ 70 ఏళ్ల పాలనలో బ్రహ్మపుత్ర నదిని దాటడం ఎల్లప్పుడూ పెద్ద సవాలుగా ఉండదేదని ఆరోపించారు. దాదాపు 7 దశాబ్దాల పాలనలో ఆ పార్టీ బ్రహ్మపుత్ర నదిపై కేవలం 3 వంతెనలను మాత్రమే నిర్మించాయన్నారు. గత 10-11 ఏళ్లలో బీజేపీ సర్కార్ బ్రహ్మపుత్ర నదిపై ఐదు పెద్ద వంతెనలను పూర్తి చేసిందని తెలిపారు. కాంగ్రెస్ అసోంకు సమస్యలను మాత్రమే ఇచ్చిందని, బీజేపీ మాత్రం వాటికి పరిష్కారాలను చూపిందన్నారు.

# అమెరికా ఒప్పందంతో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి. ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడని అన్నారు. ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధారపడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరుద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్ గాంధీ విమర్శించారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

### గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

### 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14 :** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్‌ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు. దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి- త్రిమ్బక్ -- పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ



ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది. స్టార్టప్ ఇండియా ఫండ్ 2.0 కి 10 వేల కోట్ల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత 13.3 లక్షల కోట్ల ప్రాజెక్టులకు కేంద్ర ఆమోదం తెలిపింది. 2024 లో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 1,89,601 కోట్లతో 49 రైల్వే ప్రాజెక్టులకు , రూ. 2,48,053 కోట్లతో 24 జాతీయ రహదారుల ప్రాజెక్టులును కేంద్రం చేపట్టింది. అలాగే రూ. 1,15,406 కోట్లతో 9 మెట్రో ప్రాజెక్టులు, రూ. 7,339 కోట్లతో నాలుగు నూతన ఎయిర్పోర్టుల నిర్మాణానికి కేంద్రం నిర్ణయం తీసుకుంది. రూ. 1,45,945 కోట్లతో పోర్టు నిర్మాణానికి, రూ. 6,811 కోట్లతో రెండు రోప్ వే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కేంద్రం చేపట్టింది. అలాగే 3 హైడ్రో ప్రాజెక్టులకు గాను బడ్జెట్‌లో రూ. 28,432 కోట్ల నిధులను కేటాయించింది. అంతేకాకుండా రూ. 28,602 కోట్లతో 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకు అమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజనకు కింద రూ. 5,36,137 కోట్లు కేటాయింపు చేసింది.

# ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారామీటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారామీటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా అని నిలదీశారు.

వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

(మొదటి పేజీ తరువాయి)

శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

- ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి



**హైదరాబాద్,ఫిబ్రవరి 14 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

# యువతకు వ్యాపారమే అభివృద్ధికి పునాది



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల డివిజన్ రామరాజు నగర్ మెయిన్ రోడ్, సుచిత్ర సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన స్మాక్ఎంజ్ కాఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత స్వయంకృషితో వ్యాపార రంగంలో అడుగులు వేయడం వల్ల ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా సమాజం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా యువకులకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు.అనంతరం షాప్ నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ భవిష్యత్తులో వ్యాపారాన్ని మరింత విస్తరించి విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, ద
నరేందర్ రెడ్డి, కాలే గణేష్, నల్లనాగుల నాగరాజు, మధు, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్‌తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కూన శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వానాలు, వినతులు



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ భరోసా ఇచ్చారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్‌లో ఉన్న తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన పలు ఆహ్వానాలను ఆయనకు అందజేశారు.ఆహ్వానాలను స్వీకరించిన అనంతరం నాయకులు, కార్యకర్తలు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, ప్రజా సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను మాజీ శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.
కూన శ్రీశైలం గౌడ్ ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వ్యాపారాలతో ఉపాధి విస్తరణ



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** స్థానికంగా వ్యాపార సంస్థల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సంజయ్ పురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఎంటర్ ప్రైజెస్ బిస్కెట్ డిస్ట్రిబ్యూషన్ గోడౌన్‌ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గోడౌన్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా ప్రాంత ఆర్థిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె. జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, పాపి రెడ్డి, బాబు గౌడ్, ప్రవీణ్ గుప్తా, అజమ్, బ్రహ్మానంద చారి, నాగరాజు, అంజయ్య, పరశురాం, మహేష్ గౌడ్, మహేందర్ గౌడ్, అరుణ్ రెడ్డి, అప్పల శ్రీను, రాము, నర్సింహులు, గోడౌన్ యాజమాన్యం రుద్ర, దత్త, సూర్య, విక్కిరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్లకు న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ అధ్వర్యంలో ఘనంగా నివాళులు



**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి 14:**పుల్వమా ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో అమరులైన వీరులకు షాద్ నగర్ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్వర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ వీర సైనికుల త్యాగాన్ని ఈ దేశం మరువదని, ప్రతి ఒక్క భారతీయుడి కి మీ శౌర్యం, త్యాగం స్ఫూర్తి నిస్తుందని అన్నారు.పుల్వామా దాడిలో మరణించిన మన వీర సైనుకుల వెలకట్టలేనిదాని వారి త్యాగాన్ని స్మరించుకుందాం అని తెలిపారు.ఇందులో న్యూ పవర్ కుంగ్ ఫు విద్యార్థులు పాల్గొని
విరసైనికులకు నివాళులు అర్పించారు.

# ఆధ్యాత్మిక చైతన్యానికి ఆలయాలే కేంద్రబిందువులు

**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** ఆలయాలు ఆధ్యాత్మికతకు, సాంస్కృతిక విలువలకు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ సొసైటీ కాలనీలో గల కామాక్షి సామేత ఏకాంబర్ నాథ్ స్వామి ఆలయ 7వ వార్షికోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయాలు కేవలం పూజా స్థలాలే కాకుండా సమాజానికి



ఆధ్యాత్మిక దిశను, సాంస్కృతిక గుర్తింపును అందించే కేంద్రాలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి వార్షికోత్సవాలు భక్తుల్లో ఐక్యతను పెంపొందించి, సామాజిక సమరసతను బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఇస్మాయిల్, గుబ్బాల లక్ష్మీ నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, నాయుడు, రవి, రాజా, బుజ్జి, భద్రయ్య, రాజు, దుబాయ్ శ్రీను, హరీష్, గిరి, 129 డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంపత్ మాధవ్ రెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, మేడి చంద్ర శేఖర్‌తో పాటు భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తలకు వేదిక సైన్స్ ఫెయిర్‌లు



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద అన్నారు.
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పరిధి మగ్దూమ్ నగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌ను ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, సాంకేతిక ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంచుతాయని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేస్తున్న కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో విద్యా ప్రమాణాలు కొనసాగించాలని సూచించారు.ఈ కార్య్ర కమంలో మాజీ కార్పొరేటర్ కె. జగన్, డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, అజమ్, బ్రహ్మానంద చారి, ముంతాజ్ అలీ, నాగరాజ్, చంద్రశేఖర్, రాములు, ఖాదర్, గిరి, పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, గడ్డమీది బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నెక్నంపూర్ పెద్ద చెరువు కలుషిత నీటిని శుద్ధి చేయాలి
## పలుమార్లు వేడుకున్న స్పందించని అధికారులు


**వార్తాపత్రిక నార్సింగ్ గండిపేట్ మండల్ :**నెక్నంపూర్ డివిజన్ పరిధి లోనీ పెద్ద చెరువులో కలుస్తున్న కలుషిత నీటిని శుద్ధి చేసి ఇబ్రహీం బాగ్ చెరువుకు తరలించమని అధికారులను స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, స్థానిక నాయకులు పలుమార్లు కోరడమైనది.సంబంధిత పనుల కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ 2 పథకం కింద 2.35 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినవని, అట్టి పనులు మొదలు పెట్టే సమయములో మునిసిపల్ డివిజనల్ అధికారి, ఇరిగేషన్ శాఖ అధికారి మరియు చెరువుల పరిరక్షణ హైడ్రా అధికారులతో పాటు కాంట్రాక్టర్ ముందుండి పనులు కొనసాగించడం సబబే, కానీ ఇట్టి పర్యవేక్షణలో అసంబంధిత రాజకీయ నాయకులు పాల్గొనడం జరిగినదనీ, ప్రత్యేకముగా మాజీ మణికొండ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ తో పాటు కాంగ్రెసు పార్టీ నాయకులు మాత్రమే పాల్గొనడంలో ఎవరి ప్రమేయం ఎంత ఉన్నదని ప్రజలు గొంతెత్తి ప్రశ్నిస్తున్నారు.అసలు సిసలైన అధికారులు సమ న్యాయం పాటిస్తూ ముందుకు సాగాలని, కానీ ఇక్కడ కొంతమంది అధికారులు రాజకీయ నాయకులకు



తొత్తులుగా వ్యవహరిస్తున్నారని అందుకు బదులుగా ఉద్యోగాలకు రాజీనామా చేసి కాంగ్రెసు పార్టీ కండువా కప్పుకొని రాజకీయ నాయకుల పాత్ర పోషిస్తూ పెద్ద నాయకులకు వత్తాసు పలికితే బాగుంటుందని హితవు చెప్పడం జరిగినది. అదేమీ కుదరదు మెమిలాగే వ్యవహరిస్తామని అంటే అట్టి వారిపై ప్రజల మద్దతుతో ప్రజాస్వామ్య పద్ధతిలో పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళ గలమణి హెచ్చరిస్తూ, తద్వారా పార్టీ నాయకులకు వత్తాసు పలికే అధికారులపై చట్ట పరిధిలో పై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తున్న వారిలో స్థానిక బి ఆర్ ఎస్ స్థానిక వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బండమీది మల్లేశ్, భానుచందర్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, సుమన్,
దేవి ప్రియ, తది తర
నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు

**వార్తాపత్రిక గండిపేట్:** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ను హైదరాబాద్ లో కలపడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుంది అని బండ్లగూడ జాగీర్ బిజెపి జనరల్ సెక్రటరీ నీరుడు పవన్ సాయి అన్నారు. రాజేంద్రనగర్ జోన్ ఏర్పాటు చేసి రాజేంద్రనగర్ సర్కిల్ లో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాల్పుతుంటే స్థానిక ఎమ్మెల్యే కనీసం స్పందించలేదు అన్నారు. కాంగ్రెస్ బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు అధికారం లో ఉన్నప్పుడు గండిపేట్ మండల్, బండ్లగూడ జాగీర్ గాని ఒక్క మేలు కూడా జరగలేదు అని విమర్శించారు గండిపేట్ మండలం ఏర్పడి 10 సంవత్సరాలు అయితున్న కనీస సౌకర్యాలకు నోచుకో లేదన్నారు, ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటర్ కాలేజీ డిగ్రీ కాలేజీ, లేవు బండ్లగూడా జాగీర్ కు అలర్ట్ చేసిన స్టేడియం ను కాటేదాన్ కు తరలించారు,రాజేంద్రనగర్ కు కలెక్టర్ ఆఫీస్ వస్తుంది అని చెప్పి కొంగర్ కలాన్ కు తరలిస్తే స్థానిక ఎమ్మెల్యే మౌనం పాటించారు, గండిపేట్ మండలం, బండ్లగూడ జాగీర్ లో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం తో స్థానిక ప్రజలు అనారోగ్యం కి గురైతే గోల్కొండ జిల్లా ఆసుపత్రి కి వెళ్ళసిన పరిస్థితి నెలకొంది. ప్రకాష్ గౌడ్ ను



నాలుగు సార్లు గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు చేసిందేమీ లేదన్నారు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపితే స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం ధరణమన్నారు, అక్కడ దేవలప్మెంట్ మెంట్ లేదు ఇప్పుడు బండ్లగూడ జాగీర్ ను గ్రేటర్ లో కలిపితే ఇక్కడ కూడా అభివృద్ధి కూచించుకపోయే అవకాశం ఉంది. బండ్లగూడ జాగీర్ లో నివసిస్తున్న 80% పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలిసి వస్తుంది అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులకు మంత్రులకు ఎమ్మెల్యే కు ఇచ్చిన వినతి పత్రాలను పట్టించుక ోకుండా గ్రేటర్ లో కొన సాగించడం చాలా బాధాకరం రానున్న +ఎవీజ ఎన్నికల్లో ఎలక్ష న్స్ ను బహిష్కరించాలి అన్నారు. ప్రజలు అని గమనిస్తున్నారు. కాదు అని ఎన్నికలోకి వెళ్తే ప్రజలకు నష్టం కల్గించినవారు అవుతారు. ఎన్నికలోకి వెళ్లిన వారిని ప్రజలు మిమ్మల్ని బహిష్కరిస్తారు. అని హెచ్చరించారు,పార్టీ మరిన నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి మన ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఎన్నికలోకి ఎలా పోతారు, ఓటు ఎలా అడుగుతారు అని ప్రశ్నించారు, ఏ ఒక నాయకుడు కూడా ఒకరి నాయకత్వం కి కొము కాయకుండ మన ప్రాంతానికి లబ్ధి చేకురెటట్లు మన ఆలోచన ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కిస్మత్పూర్ డివిజన్ బిజెపి నాయకులు నీరుడు పవన్ సాయి, జనరల్ సెక్రెటరీ అన్నపురెడ్డి భాస్కర్ రెడ్డి, సందీప్ యాదవ్, ఉదయ్, ముఖేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతం

**- రాష్ట్ర కాంగ్రెస్ సినియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**
**- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం**

**జగిత్యాల :**మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెర వేర్చుతమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం జువ్వాడి భవన్ లో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెర వేర్చి పట్టణ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీఫ్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కి, గతంలో స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధికే ఓటేషరన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం కారణం కల్లబోల్లి మాటలు చెప్పి నాయకులు అధికారాన్ని అనుభవించారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్



పార్టీకి కోరుట్ల పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పార న్నారు.ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి ఉమ్మడి జిల్లా నాయకులు రాజోజీ, నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సంగ లింగం యాదవ్, నాయకులు భూస రాజేశ్వర్, మరిపెల్లి జనార్ధన్, చేట్ పల్లి రంజిత్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

ఆదివారం,
ఫిబ్రవరి 15, 2026

వార్తపత్రిక
జాతీయ తెలుగు దినపత్రిక



# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**వార్తాపత్రిక రాజేంద్రనగర్ నియోజకవర్గం:** మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ సాయి మోడల్ స్కూల్ లో నిర్వహించిన "రోబోటిక్స్ సైన్స్ ఫెయిర్"ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ రకాల రోబోటిక్ నమూనాలను, సైన్స్ ప్రాజెక్టులను ఆయన ఆసక్తిగా తిలకించి, వాటి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు చిన్నతనం నుండే ఇటువంటి నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని ఆయన కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక విద్యపై అవగాహన పెంచుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఇంతటి చక్కని ప్రదర్శనను ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను మరియు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలమణి భౌతిక సందర్శించిన సిఐటియు యూనియన్ అధ్యక్షులు మైపాల్ యాదవ్



**వార్తాపత్రిక గండిపేట్ :**గ్రేటెడ్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు కనీస ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. రంగారెడ్డి జిల్లా నార్సింగి జిహెచ్ఎంసి మణికొండ సర్కిల్లో విధులు నిర్వహిస్తూ చనిపోయిన జిహెచ్ఎంసి కార్మికులు బాలమ్మ భౌతిక గాయానికి జిహెచ్ఎంసి వర్కర్ యూనియన్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, మణికొండ సర్కిల్ యూనియన్ నాయకులు కే దేవేందర్ పూలమాలవేసి నివాళులర్పిస్తూ

సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ జిహెచ్ఎంసి యూనియన్ రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు చుక్కమోహన్ హాజరై నివాళులర్పించి,గ్రామాల నుండి మున్సిపాలిటీలోగా మారి ఈ మధ్యకాలంలో జిహెచ్ఎంసి గా అవతరించడం జరిగింది మణికొండ ఏరియా ఇప్పటివరకు జిహెచ్ఎంసి ఏర్పడి రెండు నెలల పైచిలుకు గడుస్తున్న కార్మికులందరికీ మున్సిపాలిటీ వేతనాలు చెల్లిస్తూ కాలయాపన చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు బోర్డు మాత్రం తిప్పారు వారి బాధ్యత పోస్టులు మార్చారు కానీ కార్మికులకు జిహెచ్ఎంసి అయిన వెంటనే జిహెచ్ఎంసి వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ కార్మికులతో శ్రమ దోపిడి చేయించుకుంటున్నారు గతంలో ఉన్న ప్రభుత్వం జిహెచ్ఎంసి కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అనేకమార్లు ధర్నాలు చేసిన సందర్భంగా పెంచకపోవడంతో అదే ధర్నాకు హాజరై ప్రస్తావ ఉన్నటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని కనీస వేతనం అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని హామీ ఇస్తూ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది ఇప్పటికీ రెండు సంవత్సరాలు పని చెల్లుతూ అవుతున్న జిహెచ్ఎంసి కార్మికులను పట్టించుకోవడం లేదు పైగా ఏ ప్రోగ్రాం చేసిన అవార్డు రివార్లు వస్తున్నట్టుగా అవార్డులు రివాళ్ళు వస్తున్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారు అధికారులు మీడియా సాక్షిగా కార్మికులు నిత్యం పనిచేసిన సందర్భంగా దుమ్ము ధూళి వెళ్లి వారి ఆరోగ్యం క్షీణించి చనిపోతున్నారు కేవలం పిఎఫ్ ఆధారంగా విధులు నిర్వహిస్తూ చనిపోయిన కార్మికురాలికి వచ్చేటువంటి డబ్బులు వచ్చే విధంగా ప్రభుత్వ అధికారి కమిషనర్ గారు చర్యలు తీసుకోవాలని .కాబట్టి వెంటనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి కార్మికులే కొంత మంది కలిసి మనిషికి వంద రూపాయల చొప్పున వసూలు చేసి 15 వేల రూపాయలు 15 000/- రూపాయలు ఇవ్వడం జరిగింది కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది యూనియన్ సమక్షంలో కుటుంబ సభ్యుల కు ఇవ్వడం జరిగింది కాబట్టి వెంటనే కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు ఏరోజైతే జిహెచ్ఎంసిలో వెళ్లినమైందో ఆ రోజు నుండి వెంటనే చెల్లించాలి ప్రభుత్వం ఇచ్చినటువంటి వాగ్దానాలు వెంటనే అమలు లేనిపక్షంలో కార్మికులందరినీ ఏకం చేసి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతాం అని వారు డిమాండ్ చేశారుఈ అంతక్రియల్లో జిఎంఖ జిహెచ్ఎంసి యూనియన్ నాయకురాలు మనీలా,రమ,లక్ష్మి రాణి. భగవతి, కళ,చంద్రకళ, లలిత,భాగ్యమ్మ,మైసమ్మ, వీరితోపాటు కార్మికులందరూ పాల్గొనడం జరిగింది.

# పుల్వామా అమరులకు రక్తదానంతో నివాళి



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర సైనికుల త్యాగాలకు గుర్తుగా కూకట్ పల్లి ఏవీ రాజు కాలనీలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాల్గొని రక్తదానం చేసి అమరులకు ఘన నివాళులు అర్పించారు.

పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కూకట్ పల్లి ఏవీ రాజు కాలనీలో జాతీయ బీసీ సంఘం కార్యదర్శి అభిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగద్గిరిగుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన అమరులైన సైనికులకు సంతాపం తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఆత్మహుతి దాడిలో అమరులైన వీర సైనికుల త్యాగాలు దేశ ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరన్నారు. ఆ ఘోర సంఘటన యావత్ ప్రపంచాన్ని కలచివేసిందని తెలిపారు. సైనికుల త్యాగాలు వృథా కాకుండా నేటి యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, దేశభక్తి భావంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ గౌడ్, సునీల్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోన్‌మ్యారో చికిత్స పొందుతున్న రోగికి సీఎం సహాయ నిధి మంజూరు



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు. ఎముకమజ్జ మార్పిడి చికిత్స పొందుతున్న రోగికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసి చెక్కును ఆయన అందజేశారు. ఎముకమజ్జ మార్పిడి చికిత్స పొందుతున్న రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి నివాసి బి. ఆనంద్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 3.25 లక్షల ఎల్‌ఓసి చెక్కును కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అన్నివిధాలుగా అండగా ఉంటానన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురుచూస్తున్నవారు ఎల్‌ఓసి విధానానికి దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ సహకారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ కళాక్షేత్ర భూమి పరిరక్షణకు అధికారుల చర్యలు

## సనాతన ధర్మ సేన కృతజ్ఞతలు



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** హిందూ కళాక్షేత్రం, శ్మశానవాటిక, ధార్మిక కార్యక్రమాల కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు చేపట్టిన అధికారులకు సనాతన హిందూ ధర్మ సేన ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సనాతన హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా హిందూ కళాక్షేత్రం, గ్రేవ్‌యార్డ్, ధార్మిక కార్యక్రమాల కోసం కేటాయించిన భూమిలో అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని గుర్తించిన సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ప్రతినిధులు, ఇటీవల స్థానిక అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. అక్రమ నిర్మాణాల కోసం కావాలనే కొంతమంది చెత్త డంపింగ్‌ను స్టోరేజ్‌గా ఉపయోగిస్తున్నారని పేర్కొంటూ నిన్న స్థానిక ఎమ్మార్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో స్థల పరిరక్షణలో భాగంగా సనాతన హిందూ ధర్మ పరిరక్షణ ప్రతినిధుల బృందం ఆ ప్రాంతాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా సమితి బృంద సభ్యుడు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, 2022 నుండి హిందువుల తరఫున నిరంతరం పోరాటం చేస్తూ పలుమార్లు స్థానిక ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. సర్వే నెంబర్ 186లో 2025లో హిందువుల కోసం మొదటగా 1.5 ఎకరాల భూమి కేటాయించగా, స్థానిక ఎమ్మార్వో సూచనల మేరకు ఆర్ఐ, సర్వేయర్ హద్దులను చూపించారని తెలిపారు. అయితే 2023లో ఆర్డీవో పంచనామా ప్రకారం హిందువులకు న్యాయబద్ధంగా రావలసిన 3.20 ఎకరాల భూమి కేటాయించాలని తమ పోరాటం కొనసాగిందన్నారు. ఈ క్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వాణి రెడ్డి ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 186లో రీ-- సర్వే నిర్వహించి, హిందువులకు కేటాయించిన భూమిని ఒకటిన్నర ఎకరాల నుంచి రెండు ఎకరాలుగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని వివరించారు.

గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్యపై స్పందించిన జిల్లా కలెక్టర్‌కు, ముఖ్యంగా స్థానిక ఎమ్మార్వో వాణి రెడ్డికి, సర్వేయర్‌కు, ఆర్ఐకి జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ హిందూ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ఉద్యమానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అన్ని పార్టీల ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.

భవిష్యత్తులో ఈ స్థలంలో ఎలాంటి అక్రమ కట్టడాలు వెలిసినా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో ఆర్ఐలకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వివిధ హిందూ సంస్థల సహకారంతో త్వరలోనే ఈ హిందూ కళాక్షేత్ర అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ హిందూ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు బిక్షపతి యాదవ్, నరేంద్ర చౌదరి, ప్రసాద్ రాజు, సచిన్, నారాయణమూర్తి, శివ, సతీష్ కృష్ణ, సాయి కృష్ణారెడ్డి, అశోక్ నాయక్, నరేష్, భూపాల్ రెడ్డి, వేణు, కిషన్, విష్ణు తదితర హిందూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులకు సత్కారం



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్, ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల నూతన అధ్యక్షులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అభినందించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని కృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బషీర్, ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సజీద్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా, వారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బషీర్, సజీద్‌లకు అలాగే వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం సమగ్ర అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. కాలనీల అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్‌ల పాత్ర కీలకమని, ప్రజలు--ప్రతినిధుల సమన్వయంతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారాలు సాధ్యమవుతాయని హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రీయ గ్రామీణ సాక్షరతా మిషన్ , హైదరాబాద్ సంస్థ వారు 120 మంది విద్యార్థులకు బ్యాగులను అందజేసారు




**వార్త ప్రతిక:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని రాంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మర్క నవీన సాగర్ దంపతులు గ్రామీణ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల అభివృద్ధి కోసం తమ సంస్థ పనిచేస్తుందని అందులో భాగంగానే ఈ పాఠశాలలో పనిచేసే రాజేశ్వరి మేడం మరియు మిత్రులు ఆంజనేయులు అడగగా హైదరాబాద్ నుండి విచ్చేసి విద్యార్థులకు సుమారు 120 బ్యాగులను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నం శశిధర్, హీరాలాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉపయోగపడే స్కూల్ బ్యాగులు ఇవ్వడం సంతోషదాయకమని ముజాబ్లో బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని.ముందు ముందు ఇలాంటి మంచి మంచి కార్యక్రమాలు పాఠశాలకు ఇంకెన్నో అందిస్తారని కోరుతున్నాము ఉపాధ్యాయులు గుర్రం వెంకన్న, చంద్ర ప్రకాష్, సంతోష్, కిన్నర శ్రీనివాస్, శ్రీధర్ ,రాజేశ్వరి, క్రాంతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు బందు పరశురాములు ,మంజుల తదితరులు పాల్గొన్నారు

# మణికొండ అంబియాన్స్ కోర్ట్ యార్డ్ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిశారు



**వార్తాపత్రిక గండిపేట్:** మణికొండ డివిజన్‌లోని అంబియన్స్ కోర్ట్ యార్డ్ గేటెడ్ కమ్యూనిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు నేడు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమ్యూనిటీకి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా కమ్యూనిటీ డ్రైనేజ్ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ పాలకవర్గం సభ్యులతో పాటు మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకల రామకృష్ణారెడ్డి, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## -సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట



**వార్త పత్రిక భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ :**భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు మరియు గిరిజన కుటుంబాలకు మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మారుమూల ప్రాంతాలలో రెవెన్యూ డివిజన్ పరిధిలో మండల రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న తాసిల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవె న్యూ కార్యాలయలలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ సంతోషంగా మహాశివరాత్రి పర్వ దినం వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరుతూ మరి ఒకసారి మహా శివరాత్రి పర్వదినం పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు...

## సాగు భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలి



వార్త పత్రిక / ఉట్నూర్ మండలం :తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్,రబీ సీజన్ అనకుండా సకాలంలో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా,కూలీలు రోషన్ బీ,చిన్న కిష్టమ్మ,శశికళ,ఎల్లమ్మ,నిర్మల తదితరులు కోరారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాలు 15000 ఇవ్వాలి కానీ 12000 వేలు మాత్రమే ఇస్తున్నారు.అప్పుడు అలా మోసం చేసి 3000 తక్కువచేస్తే ఇప్పుడు కొత్తగా యాసంగిలో పంటలు వేసిన వారికి శాటిలైట్ ఆధారంగా రైతు భరోసా ఇస్తాం అనడం సరి అయినది కాదు అని అన్నారు.పంటలు సాగు చేసే భూములన్నిటికి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది కావున వెంటనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసి ఆదుకోవాలని అన్నారు.

## హైదర్ షాకోట్ బొడ్రాయి దీపారాధన గోపురాన్ని ఏర్పాటుచేసిన నర్సింగరావు ముదిరాజ్



వార్తాపత్రిక బండ్లగూడ :జాగిర్ మునిసిపల్ పరిధిలోనీ 123 డివిజన్ హైదర్ షాకోట్ బొడ్రాయి దగ్గర దీపం పెట్టడానికి చిన్న గోపురం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ గోపురాన్ని నర్సింగ్ రావు ముదిరాజ్ తన సొంత డబ్బులతో చేయించడం జరిగిందని అన్నారు.

## "భక్తులకు పర్వదినం:టేకులపల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో రేపు విశేష పూజలు,రుద్రాభిషేకాలు"



వార్తాపత్రిక:టేకులపల్లి,ఫిబ్రవరి14 :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని టేకులపల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీ భవాని శంకర స్వామి సహిత శ్రీ గోవిందమాంబా సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం ముస్తాబైంది.రేపు(ఆదివారం,ఫిబ్రవరి 15) జరగనున్న ఈ వేడుకలకు ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ రోజంతా భక్తుల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కింది విధంగా నిర్వహిం చబడ తాయి.తెల్లవారుజామున4:00 గంటలకు పరమశివునికి అత్యంత ప్రీతికరమైన రుద్రాభిషే కములతో వేడుకలు ప్రారంభమవుతాయి.ఉదయం 10:00 గంటలకు లోక కల్యాణం కోసం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది.రాత్రి 9:30 గంటలకు శ్రీ భవాని శంకర స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తారు.అర్ధరాత్రి 12:00 గంటలకు:అత్యంత పవిత్రమైన లింగోద్భవ కాలంలో మహారుద్రాభిషేకం జరుగుతుంది.

ఈ పవిత్రమైన పూజా కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొని,స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ కార్యవర్గం కోరింది.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు,తాగునీరు వంటి కనీస సదుపాయాలకు ఎటువంటి లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

## రెండో వార్డు ఐదవ వార్డు కౌన్సిలర్లను శాలువాతో సత్కరించిన మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు





వార్త పత్రిక:- మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డు మరియు 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా గెలుపొందిన సంద ర్భంగా. మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న 2వ వార్డ్ కౌన్సిలర్ బానోతు భద్రమ్మ బిశీను, మరియు 5వ వార్డు బోడ భాస్కర్ కి శాలవా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి అబాకస్ లో సన్ రైస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




మద్దికేర ఫిబ్రవరి 14 ( వార్తాపత్రిక):-శనివారం విజయవాడలో జరిగిన స్టేట్ లెవెల్ అబాక పోటీలలో మద్దికేర మండలం పెరలి గ్రామంలోని సన్రైస్ స్కూల్లోని ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చాటారని సన్రైజ్ స్కూల్ కరస్పాండెడ్ సి రవి శేఖర్ విలేకరులకు తెలియజేశారు స్టేట్ లెవెల్ అబాకస్ పోటీలు ప్రతిభ చాటిన ఈ పల్లవి 7 క్లాస్ లెవెల్ - 5 లో ఛాంపియన్లుగా మరియు కే నందకిషోర్ 7 క్లాస్ లెవెల్ - 5 లో రెండవ స్థానంలో నిలవడం జరిగింది ఈ ఇద్దరు విద్యార్థులు తర్వాత హైదరాబాదులో జరిగే నేషనల్ అబాకస్ కాంపిటీషన్లో పాల్గొనడం జరుగుతుందని ఈ ప్రతిభ సాధించిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను సన్రైస్ స్కూల్ కరస్పాండెడ్ సి రవిశేఖర్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు

## క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు సాధ్యం



వార్త ప్రతిక :-తొర్రూరు :ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు సులభతరమవుతాయని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని సేవాలాల్ శోభాయాత్ర కమిటీ కన్వీనర్ మాలోతు సురేష్ బాబు ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ క్రీడలను క్రీడలను ఎంఈఓ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల నుంచి 40 జట్లు పాల్గొన్నాయి.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసం ఆటల పోటీలు దోహద పడతాయని తెలిపారు. విద్యార్థులు తమకు నచ్చినక్రీడలో ఆసక్తి పెంచుకుని ప్రావీణ్యం పొందితే ఉజ్వల భవిష్యత్తు. ఉంటుం దన్నారు.ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం ఇస్తుంద న్నారు. విద్య,క్రీడా ప్రమాణాలు పెంపొందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో ప్రోత్సహిస్తే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆ దిశగా పీఈటీలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం జిల్లా లక్ష్మీనారాయణ, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.యాదగిరి నాయక్,గిరిజన సామాజికవేత్త జె.సాయి కృష్ణ,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పిడి ప్రవీణ్ రెడ్డి,ఎం సిపిఐయు పార్టీ జిల్లా నాయకులు అరుణ్ నాయక్,టిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ నాయక్, డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్,సేవాలాల్ సేన జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్,గిరిజన సం ఘం యూత్నాయకులుబాలాజీ, సంతోష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## పాపాయి కుంట రక్షణకు కాలనీ ప్రజల నిరసన






వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14: పాపాయి కుంటలోకి మురికి నీరు కలవకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాలనీ ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.పాపాయి కుంటను మురికి నీటి కాలుష్యంనుంచి కాపాడి, మళ్లీ మంచినీటి చెరువుగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. తురక చెరువు నుంచి పాపాయి కుంటలోకి మురికి నీరు వదలరాదని స్పష్టంగా పేర్కొన్నారు.

తురక చెరువు నుంచి రాజధాని స్కూల్ మీదుగా ప్రవహిస్తున్న మురికి నీటిని పాపాయి కుంటలోకి కాకుండా బండారు లేఔట్ మీదుగా వెళ్లే ఎస్ఎన్డీపీ నాలాకు డైవర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. పాపాయి కుంట నుంచి సిరి బాలాజీ వరకు కేటాయించిన రూ. రెండు కోట్ల నిధులను తురక చెరువు నుంచి బండారు లేఔట్ ఎస్ఎన్డీపీ నాలాకు మళ్లించి వినియోగించాలని కోరారు.2021కు ముందులాగే పాపాయి కుంటను మంచినీటి చెరువుగా తీర్చిదిద్దాలని, పాపాయి కుంటలో తక్షణమే గుర్రపు డెక్కను తొలగించాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమాన్ని ఆకుల సతీష్, అల్లాడి మహేష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెడికల్, ఫార్మా మాఫియా ఆగడాలను అరికట్టాలి పి. రామచంద్రయ్య

- ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య




పత్తికొండ ఫిబ్రవరి14(వార్త పత్రిక):-పత్తికొండ: మెడికల్, ఫార్మా మాఫియా ఆగడాలను అరికట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలని కోరుతూ పత్తికొండలో స్థానిక చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్తంభాల మండపం వరకు ర్యాలీ చేపట్టి సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ మెడికల్ మాఫియా అడ్డగోలుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని, నకిలీ మందుల వినియోగం ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 60 వేల మెడికల్ షాపులు ఉన్నాయని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా 30 వేల మెడికల్ షాపులు ఫార్మసిస్టులు లేకుండానే మందులు విక్రయిస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం ఏర్పడిందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వాలు పీ పీ పీ విధానం పేరుతో మెడికల్ కళాశాలలను, ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పగించేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మెడికల్, ఫార్మా మాఫియా ఆగడాలు విచ్చలవిడిగా విజృంభిస్తూ ఏడాది కి వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలు, వైద్యశాల లు ప్రభుత్వ ఆధీన ంలోనే నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రజలకు నాణ్యమైన వైద్యం, మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. నబి రసూల్, డి. రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు. కారుమంచి, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కృష్ణయ్య, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, ప్రజాసంఘాల నాయకులు రంగన్న, జొహరాపురం కాశీ, ఉమామహేశ్వర్, సిద్ధ లింగప్ప, పెద్దముని, నరసింహులు, లక్ష్మన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులు

- పత్తికొండ సీఐ పులి శేఖర్ గౌడ్





పత్తికొండ ఫిబ్రవరి 14( వార్తాపత్రిక ):-2019 ఫిబ్రవరి 14న పుల్వామా వద్ద ఉగ్రవాదులు జరిపిన పిరికిపంద దాడిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సీఆర్పీఎఫ్ అమర వీరులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించేందుకు పత్తికొండ పట్టణంలోని నాలుగు స్తంభాల దగ్గర క్రోవత్తుల నివాళి కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, క్రోవత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ సీఐ పులి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, పుల్వామా అమరుల త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, దేశ రక్షణ కోసం తమ ప్రాణా లను అర్పించిన వీర జవాన్లను ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరచిపోరని తెలిపారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు దేశ ప్రజలు ఐక్యంగా నిలవాలని, యువతలో దేశభక్తి భావన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అలాగే భారతీయ గోవర్ధన్ నాయుడు కరణం నరేష్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల త్యాగం వృథా కాదని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి మార్గంలో నడిచి దేశ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య రామలింగన్న రాంపల్లి రంగయ్య మాలేఖరి వీరేష్ నరసింహులు రమణ రాజా జై చంద్ర సీసీ రంగన్న అడ్వకేట్ భాస్కర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

జై హింద్!భారత్ మాతాకీ జై!

## భక్తులు అప్రమత్తంగా ఉండాలి

- జొన్నగిరి ఎస్సై ఎన్, సి, మల్లికార్జున



తుగ్గలి ఫిబ్రవరి 14 ( వార్తాపత్రిక):-తుగ్గలి మండల పరిధిలోని బోడిబండ గ్రామంలో జరగనున్న తిమ్మ గురుడు మరియు పకీరప్ప స్వామి వార్ల తిరుణాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పై అధికారుల ఉత్తీర్వులు మేరకు మూడు రోజులపాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమైనది. జొన్నగిరి ఎస్సై ,ఎన్, సి, మల్లికార్జున తెలిపారు,మహాశివరాత్రి రోజు తిమ్మ గురుడు మరియు పకీరప్ప స్వామి వారి దర్శనంకు వచ్చే భక్తులకు అప్రమత్తంగా ఉండాలని జొన్నగిరి ఎస్సై ఎన్, సి, మల్లికార్జున, తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి వాహనాలపై వచ్చే భక్తులు రోడ్డు ప్రమాణాలను పాటిస్తూ జాగ్రత్తగా చేరుకోవాలని తెలిపారు. దేవాలయా ప్రదేశంలో వాహనాలకు కేటాయించిన ప్రదేశంలో మాత్రమే వాహనాలను ఆపాలన్నారు. ఎక్కడపడితే అక్కడ నిలిపి ట్రాఫిక్ అంతరాయంకలిగించరాదన్నారు. దర్శన సమయంలో భక్తులు సమయపాలన పాటించా లన్నారు.అధికారులు ఏర్పాటు చేసిన క్యూలైన్లలో వెళ్లి దర్శనం చేసుకోవాల న్నారు.పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు.పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. వస్తువులు, డబ్బు,బంగారు ఆభరణాల పట్ల జాగ్రత్త తీసుకోవాలన్నారు.ఏదైనా సమస్య ఉంటే దగ్గరలో ఉన్న పోలీసు సిబ్బందికి తెలపాలన్నారు. ఎవరైనా అనుమానితులు కనపడితే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# మున్సిపల్ ఫలితాలతో ఆ రెండు పార్టీల పొత్తుకు తొలి అడుగు




**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు.కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు.'జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

# కుక్కపిల్లను దత్తత తీసుకున్న మంత్రి సీతక్క




**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ మంత్రి సీతక్క.. ఓ కుక్కను దత్తత తీసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని కేబీఆర్ పార్కులో శనివారం డాగ్ అడాప్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఓ కుక్కను దత్తత తీసుకున్నారు. మంత్రి కొండా సురేఖ, ఎంపీ రేణుకా చౌదరి చేతుల మీదుగా ఇండియన్ బ్రీడ్‌కు చెందిన ఓ కుక్క పిల్లను మంత్రి సీతక్క దత్తత తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు కుక్క పిల్లలను దత్తత తీసుకున్నారు. మంత్రు లు కొండా సురేఖ, సీతక్క, ఎంపీ రేణుకా చౌదరి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సీతక్క.. కార్యక్రమాన్ని నిర్వహించిన జీహెచ్ఎంసీ అధికారులను అభినందించారు. నగరం నడిబొడ్డున ఇలాంటి మంచి కార్యక్ర మం నిర్వహించడం అభినందనీయమన్నారు. వీధి కుక్కలను దత్తత తీసుకోవడం ద్వారా.. వాటికి జీవించే హక్కు కల్పించ టంతో పాటుగా సమాజంలో మానవత్వాన్ని పెంపొందించవచ్చని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచంలో ప్రతి ప్రాణికి జీవించే హక్కు ఉందని సీతక్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ అహింసా సిద్ధాంతాన్నే ఎల్లప్పుడూ అనుసరిస్తూ వస్తోందని.. అహింసా యుత పద్ధతులలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. విశ్వాసానికి, నమ్మకానికి కుక్క మారుపేరు అని.. ఇంట్లో ఒక కుక్క ఉంటే సురక్షితంగా, భద్రతా ఉన్నామనే భావన ఉంటుందన్నారు. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి సీతక్క తెలిపారు.మంత్రి సీతక్క వార్నింగ్.మరోవైపు తెలంగాణలో ఇటీవలి కాలంలో కుక్కలను చంపేసిన ఘటనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇలాంటి ఘటనలపై మంత్రి సీతక్క స్పందించారు. కొన్నిచోట్ల కొంతమంది సర్పంచులు కుక్కలను చంపివేయించిన ఘటనలు ప్రస్తావిస్తూ.. అలాంటి చర్యలను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందన్నారు. అలాంటి చర్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ తప్పులను ప్రభుత్వానికి ఆపాదించడం సరైంది కాదని అన్నారు. వీధి కుక్కలను చంపకూడదని, నియంత్రణ చర్యలు పాటించి.. మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు.గతంలో గ్రామాల్లో ప్రతి ఇంట్లోనూ ఒక కుక్క ఉండేదని.. పది మందితో సమానంగా కాపలా కాసేదని సీతక్క గుర్తుచేశారు. అందరూ స్వదేశీ కుక్కలను దత్తత తీసుకోవాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. మానవత్వ విలువలు తగ్గిపోయి మానవ సంబంధాలు దెబ్బతింటున్న నేటి పరిస్థితులలో.. కుక్క మాత్రం ఎల్లప్పుడూ తన యజమాని పట్ల విశ్వాసంతో ఉంటుందని సీతక్క అన్నారు.

# పోలీస్ వేషం చూసి మోసపోకు అది నమ్మి మునిగిపోకు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:**ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువయ్యాయి. చాలా మంది ఈజీ మనీ కోసం సైబర్ నేరాల బాట పడుతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించేందుకు అమాయకులను టార్గెట్ చేసి అందిన కాడికి దోచుకుంటున్నారు. సైబర్ నేరాల్లోనూ రోజుకో కొత్త తరహా నేరాలు వెలుగులోకి వస్తున్నాయి. అందులోనూ ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్న పేరు డిజిటల్ అరెస్ట్. మేం సీబీఐ, ఈడీ, ఇన్ కం ట్యాక్స్ నుంచి కాల్ చేస్తున్నా మని అమాయకలకు వీడియో కాల్స్ చేస్తున్నారు. మీ పేరుతో డ్రగ్స్ పార్శిల్ వచ్చిందని.. కేసు నుంచి తప్పించాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఆందోళనకు గరవుతున్న చాలా మంది అడిగిన వెంటనే డబ్బులు పంపుతున్నారు. చాలా మంది చదువుకున్న వారు డిజిటల్ అరెస్ట కారణంగా కోట్లు నష్టపోయారు.ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఓ వీడియో షేర్ చేశారు. ఓ వ్యక్తి డిజిటల్ అరెస్ట్ అంటే ఏంటి..? మనల్ని సైబర్ కేటుగాళ్లు ఎలా మోసం చేస్తున్నారు.. ఎలా అప్రమత్తంగా ఉండాలనే అంశాలను వివరించారు. ఆ వీడియోను సజ్జనార్ ట్విట్టర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. పోలీస్ వేషం చూసి మోసపోవద్దని.. వీడియో కాల్ నమ్మి మునిగిపోకూడదని హెచ్చరించారు. అసలు డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని చెప్పారు.' డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్ల చేస్తున్న మోసాల గురించి ఈ వీడియోలో చాలా చక్కగా వివరించారు. నకిలీ పోలీసులుగా మారి.. వీడియో కాల్స్ ద్వారా ప్రజలను ఎలా భయపెడుతున్నారో పూసగుచ్చినట్లు చెప్పారు. దయచేసి గమనిం చండి... పోలీసులు ఎప్పుడూ వాట్సాప్ లేదా వీడియో కాల్స్ ద్వారా విచారణ జరపరు, డబ్బులు అడగరు. అసలు డిజిటల్ అరెస్ట్ అనే పదమే చట్టంలో లేదు. ఇలాంటి కాల్స్ వస్తే ఆందోళన చెందకండి. హైదరాబాద్ పోలీసులు చేపట్టిన 'జాగృత్ హైదరాబాద్ – సురక్షిత్ హైదరాబాద్' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఈ వీడియోను షేర్ చేసి, మీ వారికి కూడా అవగాహన కల్పించండి.' అని సజ్జనార్ వెల్లడించారు.

# దెబ్బతీసిన రెబెల్స్ - బరిలోకి దిగి సత్తా చాటిన స్వతంత్ర అభ్యర్థులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో రాష్ట్రంలో పలు చోట్ల రెబెల్స్ సత్తా చాటారు. తమకు వార్డు సభ్యుడిగా పోటీ చేసేందుకు సీటు కావాల్సిందేనని కొందరు పట్టుబట్టారు. ప్రధాన పార్టీలు ససేమిరా అనడంతో వారు తమ బాధ్యతలను వదులుకుని స్వతం త్ర అభ్యర్థులుగా బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలా పోటీ చేసిన అభ్యర్థులుగా బరిలోకి దిగారు. కొన్నిచోట్ల బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. జగిత్యాలలో మొత్తం 9 మంది కాంగ్రెస్ రెబెల్స్ విజయం పతాకం ఎగురవేశారు. వారందరు ఎవరా అని ఆరాతీయగా మంత్రి జీవన్‌రెడ్డి అనుచరులే కావడం గమనార్హం. అక్కడ బీజేపీ రెబెల్స్ మరో ముగ్గురు విజయఢంకా మోగించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో 6 మంది, కోదాడలో ముగ్గురు, హుజూరాబాద్‌లో ఇద్దరు, కామారెడ్డిలో ముగ్గురు కాంగ్రెస్ రెబెల్స్ సత్తా చాటారు.నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో 10వ వార్డులో బీఆర్ఎస్ రెబెల్ అభ్యర్థి పోటీ చేశారు. కానీ ఓట్లు చీలి కాంగ్రెస్ అభ్యర్థి షేక్ ఎజాస్, బీఆర్ఎస్ అభ్యర్థిపై కేవలం ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు. దాంతో బీఆర్ఎస నేతలు తలపట్టుకుంటున్నారు.కరీంనగర్ కార్పొరేషన్ 2వ డివిజన్‌లో బీఆర్ఎస్ రెబెల్ కారణంగా అక్కడ ఆ పార్టీ ఓటమికి గురయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చంద్రయ్యకు 938 ఓట్లు రెబెల్ అభ్యర్థి దాసరి సాగర్‌కు 1,535 వచ్చాయి. దాంతో అక్కడ 1,703 ఓట్లు పొందిన బీజేపీ అభ్యర్థి శ్రీనివాస్ విజేతగా నిలిచారు.మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో 114 వార్డుల్లో కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థుల కారణంగా రెండు చోట్ల ఓడిపోయింది. ఒకటో వార్డులో కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి కాంతయ్యపై బీజేపీ అభ్యర్థి సిద్ధార్థ గెలిచాడు. 14 వార్డులో ఇద్దరు కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థులు 290 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి అడ్డగూరి రమేశ్‌కు 111 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థికి 411 ఓట్లు దక్కాయి. కాంగ్రెస్ అభ్యర్థులు వేర్వేరుగా పోటీ చేయడంతో ఓటర్లు సైతం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారని కాంగ్రెస్ నేతలు విశ్లేషిస్తున్నారు.జనగామ మున్సిపాలిటీ లో 2 స్థానాలు, మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఐదు చోట్ల రెబెల్స్ కారణంగా కాంగ్రెస్ నష్టపోయింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీలోని 16వ వార్డులో రెబెల్ అభ్యర్థి కారణంగా కాంగ్రెస్ ఒక వార్డును కోల్పోయింది. అక్కడ పురపాలికలోని కాంగ్రెస్ అభ్యర్థికి 250 ఓట్లు దక్కగా రెబెల్‌కు 222 ఓట్లు లభించాయి. ఫలితంగా బీఆర్ఎస్ అభ్యర్థి గజ్జల మహేశ్ కేవలం 13 ఓట్ల తేడాతో గెలిచారు. 17వ వార్డులో కాంగ్రెస్ తరఫున ఇద్దరు తిరుగుబాటు అభ్యర్థులు పోటీలో నిలిచారు. దాసరి స్వరూపకు 174 ఓట్లు, దాసరి గంగా జమునకు 80 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థిని షబానా షర్వీన్?కు 232 ఓట్లు వచ్చాయి. ఫలితంగా ఆమెపై ఇండిపెండెంట్ అభ్యర్థిని ఫర్హానాజ్ 23 ఓట్లతో సత్తా చాటింది.ఇల్లెందు మున్సిపాలిటీలో 24 వార్డులో దాదాపు 19 స్థానాలు కాంగ్రెస్ బరిలో నిలిచింది. 3 వార్డుల్లో బీఆర్ఎస్, రెండు చోట్ల ఇద్దరు స్వతంత్రులు సత్తా చాటారు. అయితే ఇక్కడ స్వతంత్రుల్లో ఒకరు కాంగ్రెస్‌రెబెల్. మొత్తం మీద ఇక్కడ అధికార పార్టీకి కనీస పోటీ ఇవ్వలేకపోయింది. మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరటం, అభ్యర్థుల ఎంపికలో లోటుపాట్ల కారణంగా బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంది.మొత్తం మీద రెబల్స్ ఎఫెక్ట్ అన్ని పార్టీల మీద కనిపించింది. అధికార పార్టీనే కాకుండా అటు విపక్షమైన బీఆర్ఎస్, బీజేపీలకు అసంతృప్తుల సెగ గట్టిగానే తగిలింది. పార్టీ జెండాలు మోసిన తమకు టికెట్ ఇవ్వకుంటే గెలుపోటములను ఎలా ప్రభావితం చేస్తామో రెబల్స్ అన్ని పార్టీలకు రుచి చూపించారు.

# అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తాం



**కుభీర్ :** ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను విక్రయించాలని అధిక ధరలకు అమ్మితే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారిణి సారిక రావు ) హెచ్చరించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలోని శ్రీరామ ట్రేడర్స్ ఫర్టిలైజర్ దుకాణాన్ని శనివారం ఆమె సందర్శించారు.నాలుగు రోజుల క్రితమే ఈ దుకాణ లైసెన్స్ రద్దుకు జిల్లా ఉన్నతాధి కారులకు సిఫారసు చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఈ దుకాణాన్ని తెరిచి ఉంచుతూ రూ. 266 రూపాయల యూరియా బస్తా రూ.360 నుండి రూ. 370 వరకు విక్రయిస్తున్నారని రైతులు ఫిర్యాదు చేయడంపై ఆమె మండిపడ్డారు. తాము ఎరువులను విక్రయించడం లేదని, రైతులు బుక్ చేసుకున్న యూరియా బస్తాలను ఇవ్వడం కోసమే దుకాణం తెరిచి ఉంచినట్లు డీలర్ తెలిపారు.ఈ సందర్భంగా వెంటనే దుకాణాన్ని వ్యవసాయ అధికారిని సారిక రావు మూసి వేయించారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని రెండు ఫర్టిలైజర్ షాపులను ఆమె తనిఖీ చేసి అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని డీలర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఏవో సారిక రావు తో మాట్లాడుతూ ఫర్టిలైజర్ యాప్ వల్ల ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. కొద్దిరోజుల్లో సమస్య తీరిపోతుందని అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు.

# మున్సిపల్ జోష్ రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్




**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది.(శనివారం) సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

# నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్ల ఖర్చు ఎన్నికల్లో ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి



**నిజామాబాద్ :** తెలంగాణ మున్సిపల్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు ఆ ఎన్నికలను ప్రతిష్ఠా త్మకంగా తీసుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. కొందరు అభ్యర్థులు లక్షలు, కోట్లు ఖర్చు పెట్టినా.. విజయం సాధించలే కపోయారు. నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు వెచ్చించిన నిజామాబాద్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి కాటిపల్లి శమంతకు స్థానిక ఓటర్లు షాకి చ్చారు. 19వ డివిజన్ నుంచి బరిలోకి దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేషన్ సమయంలో ఆమె మున్సిపాలిటీకి పన్ను బకాయి ఉండటంతో రూ. 8 కోట్లు పన్ను చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ముందుగానే మేయర్ అభ్యర్థిగా ప్రకటిం చటంతో గెలుపు కోసం ఏమాత్రం వెనకాడలేదని సమాచారం. డివిజన్‌లోనూ ఓటుకు డబ్బులిచ్చినా ఓటర్లు కనికరం చూపలేదు. మట్టుత్తంగా ఆమె 20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది.కాగా, నిజామాబాద్ కార్పొరేషన్‌లో మట్టుత్తం 60 డివిజన్లు ఉండగా.. బీజేపీ 28 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ ఒక్క చోట మాత్రమే విజయం సాధించాయి. ఏ పార్టీకి ఇక్కడ స్పష్టమైన ఆధిక్యత లభించలేదు. మేయర్ పీఠం దక్కాలంటే 31 స్థానాలు రావాలి. ఎంఐఎంతో కలిపి తమకు 31 స్థానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓట్లతో తామే ఇందూరు మేయర్ స్థానాన్ని దక్కించుకుంటామని బీజేపీ నేతలు అంటున్నారు. ఈ నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది.ఇక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 66 చోట్ల స్పష్టమైన ఆధిక్యాన్ని ఆ పార్టీ సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. బీజేపీ ఒక్క మున్సిపాలిటీలోనూ సగానికంటే ఎక్కువ వార్డులు గెలుచుకోలేకపోయింది. వార్డుల పరంగా చూస్తే మొత్తం 2,581 వార్డుల్లో కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 716, బీజేపీ 261, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు, ఇతరులు కలిపి 257 చోట్ల విజయం సాధించారు. మట్టుత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 కాంగ్రెస్ దక్కించుకోగా.. ఒకటి బీజేపీ, మరో మూడు చోట్ల హంగ్ ఏర్పడింది. హంగ్ ఉన్న చోట్ల కూడా కాంగ్రెస్ పార్టీకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# మున్సిపల్ జోష్ రైతులకు సర్కార్ గుడ్‌న్యూస్




**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు గుడ్ న్యూస్ చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా డిసైడ్ చేసినట్లు తెలుస్తోంది. (శనివారం) సాయంత్రం 6 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది

# ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం వారం రోజులు గడిచినప్పటికీ




**హైదరాబాద్, ఫిబ్రవరి 14:** హైదరాబాద్‌లోని బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్ గ్రామంలో సదరు హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

# లోకేశ్ సర్ మా పాఠశాలను కాపాడండి



**మదనపల్లె(చిత్తూరు):** 'లోకేశ్ సర్..నేను చదువుకున్న పాఠశాల స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారు..మీరైనా కాపాడండి సార్' అంటూ పూర్వ విద్యార్థిని బి.నాగలక్ష్మి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్(కు వాట్సాప్ ద్వారా లేఖ రాసింది. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ పాలెంకొండలో 1991లో సీఎం చంద్రబాబు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మంజూరు చేశారని, ఇక్కడ 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపింది. ఇదే పల్లెలో వైసీపీ నేత ఒకరు పాఠశాల ఆవరణలోని 2కుంటల స్థలాన్ని ఆక్రమించేందుకు కుట్రలు పన్నారని పేర్కొంది.కొండ నీళ్లను పాఠశాల ఆవరణలోకి మళ్లించాడని, బయో ఫెన్సింగ్ మొక్కలను ఆవులతో మేపించేశాడని వివరించింది. ఈ విషయమై తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని తెలిపింది. పాఠశాల మూతపడితే స్థలాన్ని ఆక్రమించడం సులువు అవుతుందని భావించి టీచర్లను బెదిరిస్తున్నాడని తెలిపింది. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకుని తమ ఊరి పాఠశాల స్థలానికి రక్షణ కల్పించి, పాఠశాల మూతపడకుండా చూడాలని కోరింది.

# ఏపీ అసెంబ్లీకి ఒకే రంగు చీరలో మహిళా ఎమ్మెల్యేలు సభకు ప్రత్యేక శోభ



**అమరావతి :** బడ్జెట్ సమావేశాల వేళ ఏపీ అసెంబ్లీలో అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. రేపటి మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికార కూటమికి చెందిన మహిళా ప్రజా ప్రతినిధులు ఒకే రంగు చీరలు ధరించి సభకు రావడంతో అసెంబ్లీలో ఆధ్యాత్మిక, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తూ ఒకే రకమైన వస్త్రధారణతో సభకు హాజరయ్యారు.ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా.. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సహా పలువురు మహిళా ప్రజాప్రతినిధులు శివతత్వానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేకమైన చీరలను ధరించి సభకు వచ్చారు. వారి రాకతో శాసన సభ ప్రాంగణం కళకళలాడింది. మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, ఎస్ సవితతోపాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు సైతం ఈ ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను పాటించారు. ఒకే రంగు, ఒకే తరహా వస్త్రధారణతో కనిపించిన వారు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా మహిళా ఎమ్మెల్యేలంతా కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు చూపిన ఉత్సాహాన్ని, వారి ఐక్యతా స్ఫూర్తిని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. సంస్కృతీ సంప్రదాయాలకు విలువ ఇస్తూ.. పండుగ స్ఫూర్తిని సభకు తీసుకురావడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మహిళా శక్తికి, వారి సంఘటితత్వానికి ఇది నిదర్శనమని కొనియాడారు.ఇదిలావుంటే రాజకీయాలకు అతీతంగా శాసనసభ వేదికగా మన సంప్రదాయాలను గౌరవించుకోవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ ముందస్తు శివరాత్రి వేడుకల సందడి అసెంబ్లీకి కొత్త శోభను తీసుకొచ్చింది.

# కనక దుర్గమ్మ పాదాల చెంత ఏపీ బడ్జెట్ ప్రతులు.. పూజలు నిర్వహించిన అధికారులు



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ శాసనసభా బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికిగాను ప్రవేశపెట్టిన బడ్జెట్ కాపీలను ముందుగా విజయవాడలోని కనకదుర్గమ్మ పాదల చెంత ఉంచారు. ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్తిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు.అనంతరం అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. రూ.3.32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేవ పెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. .75,868 కోట్లు ఉంటుందని మంత్రి వెల్లడించారు.రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 6 వేల కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ. 13,546 కోట్లు, విద్యుత్ రంగానికి రూ 13,934 కోట్లు , గృహ నిర్మాణ రంగానికి రూ. 5,451 కోట్లు , ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4 వేలు కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హచ్‌కు రూ. 30 వేల కోట్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ. 6,105 కోట్లు కేటాయించన్నుట్లు వివరించారు .

# శైవక్షేత్రాలకు 146 బస్సుల తరలింపు



**తిరుపతి:** శివరాత్రిని పురస్కరించుకొని రాష్ట్రంలో పలు శైవక్షేత్రాలకు జిల్లాలోని వివిధ డిపోల నుంచి 146 ఆర్టీసీ బస్సులు తరలివెళ్లాయి. నరసారావుపేట జిల్లా కోటప్పకొండకు 70 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు, 6 సాధారణ ఎక్స్‌ప్రెస్‌లు, మదనపల్లెలోని మల్లయ్యకొండకు 30 సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌లు, శ్రీశైలానికి సాధారణ ఎక్స్‌ప్రెస్?లు 30, అల్ట్రాడీలక్స్‌లు 2, సూపర్‌లగ్జరీలు 8 బస్సులు శుక్రవారం మధ్యాహ్నం నుంచి బయల్దేరి వెళ్లాయి.శని, ఆది, సోమవారాల్లో ఆయా క్షేత్రాలకు రాకపోకలు సాగించి శివభక్తులను గమ్యస్థానాలకు చేర్చనున్నాయి. మంగళవారం ఉదయానికి తిరిగిరానున్నాయి. జిల్లాలో బస్సుల కొరత ఏర్పడకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. తిరుమలకు ఎలక్ట్రిక్ బస్సులను పూర్తిస్థాయిలో తిప్పనున్నారు.కడప, నెల్లూరు, మదనపల్లె పట్టణాలకు తిరిగే ఎలక్ట్రిక్ బస్సుల్లో కొన్నింటిని దారిమళ్లించారు. చెన్నై, బెంగళూరు, కంచి, వేలూరు, సత్యవేడు వంటి దూరప్రాంతాలకు ఆపివేసి మూడురోజుల పాటు ఘాట్‌సెక్షన్‌కు కేటాయించారు. తిరుపతి - శ్రీకాళహస్తికి నడిపేందుకు చిత్తూరు 1, 2 డిపోల నుంచి 10 ఎక్స్‌ప్రెస్ బస్సులు రప్పించారు. సిబ్బంది కొరతతో డ్యూటీలు కేటాయించడం అధికారులకు తలనొప్పిగా మారింది.

# హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేలంతా హ్యాపీ: సీఎం చంద్రబాబు



**అమరావతి, ఫిబ్రవరి 14:** రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. ఇవాళ సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సంభాషణలో అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అనే వారసత్వ సమస్యను కేంద్ర సహకారంతో మేనేజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారలకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు.రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు.కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు.ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్ర బాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు (ముఖ్యంగా దానిమ్మ) పండుతున్నా యని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు.రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2-3 ఏళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.

# ఏపీ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగం



**అమరావతి, ఫిబ్రవరి 14:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు.యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు.సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ. 6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లిం చామని తెలిపారు.భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తో ంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయి ంచినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

# ఏపీ బడ్జెట్‌లో గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసంపై ప్రస్తావన



**అమరావతి, ఫిబ్రవరి 14:** ఏపీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించారు మంత్రి పయ్యావుల కేశవ్ (. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాల పునరుద్ధరణ, ఆర్థిక కార్యాకలాపాల పునరుజ్జీవన చర్యలను ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో వివరించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను కూడా బడ్జెట్‌లో పొందుపరిచారు. ఆర్థిక శాఖ వర్గాలు ఇలాంటి అంశాలను బడ్జెట్‌లో ప్రస్తావించడం ఇదే తొలిసారి. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియజేయడం కోసమే ఈ వివరాలను చేర్చామని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. వడ్డీలను తగ్గించాలని..ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలను తగ్గించామని వివిధ ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరిపామని తెలిపారు. 12.3 శాతం వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆ సంస్థలను ఒప్పించామని వివరించారు. ఇప్పటి వరకు రూ. 43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిగాయని అన్నారు. దీని ఫలితంగా ఏడాదికి రూ. 327 కోట్లు ఆదా అవుతోందని చెప్పారు. మరో రూ. 1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించేందుకు సంప్రదింపులు కొనసాగుతున్నాయని, ఇవి ఫలిస్తే ఏడాదికి రూ. 1658 కోట్లు ఆదా అవుతుందని అంచనా వేశారు ఆర్థిక మంత్రి.నిధుల విడుదల పెరిగింది..గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బిల్లుల్లో రూ. 24,811 కోట్లు చెల్లించామని పయ్యావుల కేశవ్ వెల్లడించారు. ఆర్థిక కార్యకలాపాల పునరుద్ధరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.37,030 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం కోసం ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ. 3,797 కోట్ల మేర బదలాయించామని చెప్పారు. గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీమ్‌ల పునరుద్ధరణకు రూ. 18,701 కోట్లు వెచ్చించామని చెప్పారు. దీని ఫలితంగా కేంద్రం నుంచి మరిన్ని నిధులు విడుదల అవుతున్నాయని మంత్రి పయ్యావుల వివరించారు.రూ.100 కోట్లతో ఏపీ హెల్త్ ఫండ్ .సంపద సృష్టి లక్ష్యంగాఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును బడ్జెట్‌లో ప్రతిపాదించినట్టు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రూ.100 కోట్ల కార్పస్‌తో ఈ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టనున్నామని చెప్పారు. ప్రైవేట్ ఇన్వెస్టర్లను భాగస్వాములుగా ఆహ్వానిస్తున్నామని బడ్జెట్‌లో వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూరేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. వివిధ దేశాలు సావరిన్ ఫండ్‌ల ద్వారా ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతున్నట్టు, అదే విధానాన్ని ఏపీలోనూ కూటమి ప్రభుత్వం అవలంబిస్తోందని మంత్రి వివరించారు.ఆర్థిక సంస్కరణలపై.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్ధరించడానికి తీసుకొచ్చిన సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించారు ఆర్థిక మంత్రి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ట్రెడ్స్ డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సాస్కీ కింద ఇప్పటి వరకు రూ. 6,544 కోట్ల నిధులను వినియోగించు కున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ. 1,438 కోట్లు వినియోగించుకునే అవకాశం ఉందని వెల్లడిం చారు. పార్టనర్‌షిప్ సమ్మిట్ సక్సెస్‌ఫుల్‌గా జరిగిందని, ఏపీ లాజిస్టిక్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. పారిశ్రామిక వృద్ధి కోసం ఇప్పటి వరకు 26 పాలసీలు రూపొందించామని మంత్రి పేర్కొన్నారు.

# పార్టీ నిర్ణయమే ఫైనల్ నేతలకు మంత్రి నారా లోకేశ్ దిశానిర్దేశం



అమరావతి, ఫిబ్రవరి 14 : టీడీపీ నేతలకు ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పార్టీ పరంగా నేతలంతా ఏబీసీ ఫార్ములా అనుసరించాలన్నారు. సరైన ప్రణాళిక(ఏబీసీ) అనే ఈ సూత్రంతో నిత్యం ప్రజల్లో ఉండాలని సూచించారు. పార్టీ నిర్ణయం తీసుకునే ముందు వరకూ ఎవరు ఎంతైనా తమ అభిప్రాయాలను బలంగా వినిపించవచ్చని పేర్కొన్నారు. ఒకసారి పార్టీ నిర్ణయం జరిగాక నేతలు ఎవరైనా దానికి కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. ఈనెల 28న యలమంచిలిలో శంకుస్థాపన చేసే బ్లూ జెట్ పరిశ్రమ ద్వారా రూ.2300 కోట్ల పెట్టుబడి ఏపీకి రానుందని చెప్పుకొచ్చారు.మానవీయ సంబంధాలు ముఖ్యం.ఏఐ, క్వాంటం ఎంత ముఖ్యమో మానవీయ సంబంధాలూ అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర ముగిశాక టీడీపీ నేతలందరితో సరదాగా మాట్లాడేవాడినని, అధికారంలోకి వచ్చాక కూడా ఆ హ్యూమన్ రిలేషన్ మిస్ కాకూడదని చెప్పారు. తనకు నాయకులు అంతా తెలుసు.. కానీ వారి కుటుంబ సభ్యులు కొంతమంది తెలీదని చెప్పుకొచ్చారు. నేతల కుటుంబాలతో బంధం బలోపేతం కోసమే డిన్నర్ సమావేశాలు నిర్వహించామని స్పష్టం చేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాలప్పుడైనా ఇలా నేతలందరితో ఏటా కలిసేలా ప్రణాళిక చేసుకున్నానని తెలిపారు.ఇంకో 2కిలోలు బరువు తగ్గాలి.రాత్రి 9:30 దాటినా ఆత్మీయ సమావేశం నుంచి కదిలేందుకు నేతలు ఇష్టపడలేదని లోకేశ్ అన్నారు. అంత సరదాగా తెలియకుండానే సమయం గడిచిపోయిందన్నారు. బరువు మరీ ఎక్కువ తగ్గుతున్నానని అంతా అంటున్నారని, ఇంకో 2 కిలోల వరకు బరువు తగ్గితే తన లక్ష్యం పూర్తవుతుందని తెలిపారు. సంక్షోభంలో అవకాశాలు సృష్టించుకోవటం ప్రతిపక్షంలో అలవాటైందని పేర్కొన్నారు. రాజకీయంగా సిద్ధాంతాలు ఎంత అవసరమో.. నేతలతో హ్యూమన్ టచ్ అంతే అవసరమన్నారు. ఈ విషయం ప్రధాని మోదీ నుంచే నేర్చుకున్నానని వివరించారు. మోదీ ప్రధానిగా ఎంత బిజీగా ఉన్నా నేతలు ఎవరికైనా బాగోపోతే పర్సనల్‌గా ఫోన్ చేసి వారి బాగోగులు తెలుసుకుంటారనేది కొందరికే తెలుసునని చెప్పుకొచ్చారు. క్వాంటం, ఏఐలని సీఎం చంద్రబాబు చూసుకుంటారని, తాను మానవీయ సంబంధాలు చూసుకుంటానని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# చంద్రబాబుపై బండ్ల గణేశ్ అభిమానం మరువలేనిది



**అమరావతి, ఫిబ్రవరి 14:** తిరుమలకు చేపట్టిన 'సంకల్ప యాత్ర' పూర్తి అయిన సందర్భంగా సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ (కుటుంబసమేతంగా సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కలిశారు. ఈ విషయాన్ని భువనేశ్వరి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలియజేశారు. చంద్రబాబుపై బండ్ల గణేశ్ చూపిన అభిమానం మరువలేనిదని భువనేశ్వరి పోస్టు చేశారు.భువనేశ్వరి ట్వీట్..'సంకల్ప పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు తీసుకుని వచ్చిన సినీ నిర్మాత బండ్ల గణేశ్.. కుటుంబసమేతంగా కలవడం సంతోషం కలిగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై ఆయన చూపిన అభిమానం మరువలేనిది. ఆ దేవదేవుడి కరుణాకటాక్షాలు వారిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని భువనేశ్వరి ట్వీట్ చేశారు. కాగా, సంకల్ప పాదయాత్రను బండ్ల గణేశ్ విజయవంతంగా పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. జనవరి 19న తెలంగాణలోని షాద్‌నగర్‌లో ప్రారంభమైన ఈ 'సంకల్ప యాత్ర' 23 రోజుల్లో సుమారు 535-537 కిలోమీటర్ల మేర సాగింది. ఫిబ్రవరి 10న తిరుమల చేరుకున్న బండ్ల గణేశ్.. శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు. ఈ యాత్రను 2023లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమ యంలో మొక్కుకున్న మొక్కుగా బండ్ల గణేశ్ తెలిపారు. జైలు నుంచి చంద్రబాబు బయటకు వచ్చి అధికారం చేపడితే.. పాద యాత్ర చేస్తానని సంకల్పం చేశారు బండ్ల గణేశ్. ఆ మొక్కు తీరినందుకు భక్తిభావంతో ఆయన ఈ యాత్రను పూర్తి చేసి, తిరుమలలో స్వామివారిని దర్శించుకున్నారు. ' నా జన్మలో ఇది గొప్ప ఘట్టం. ఈ జన్మంతా శ్రీవారికి సేవ చేస్తాను' అని బండ్ల గణేశ్ పేర్కొన్నారు.

# అది నకిలీ సమావేశం రైతులతో రాహుల్ భేటీపై బీజేపీ విమర్శలు

**ఢిల్లీ, ఫిబ్రవరి14:** (శుక్రవారం) లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా..



అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నా రు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకు దెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# ముంబైలో కుప్పకూలిన మెట్రో పిల్లర్ స్లాబ్




**ముంబై, ఫిబ్రవరి 14:** ముంబైలోని ఓ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్‌లోని కొంత భాగం (శనివారం) కుప్పకూలింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. క్షతగ్రాతులను వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన ములుంద్ వెస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. నిర్మాణంలోని పిల్లర్‌లో కొంత భాగం అకస్మాత్తుగా కూలిపోవడంతో.. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వారు శిథిలాల కింద చిక్కుకున్నారు. వెటనే అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పిల్లర్ శిథిలాలు కూలిపోవడంతో అక్కడ పార్క్ చేసిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. శిథిలాలను తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. రక్షణ చర్యలు కొనసాగుతుండగా, మరికొందరు శిథిలాల కింద చిక్కుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అమెరికా ఒప్పందంపై ప్రధాని, మంత్రులు భ్రమలు కల్పిస్తున్నారు

అమెరికాతో మోదీ సర్కార్ చేసుకున్న ఒప్పందం కారణంగా దేశంలో వస్త్ర పరిశ్రమ, పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతారని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. ప్రధాని, ఆయన కేబినెట్ మంత్రులు ప్రజల్లో భ్రమలు కల్పిస్తున్నారని ఆయన ఎక్స్‌లో దుయ్యబట్టారు. అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకుంటేనే, భారత వస్త్ర పరిశ్రమకు సుంకాల మినహాయింపు ఉంటుందనే విషయాన్ని ఎందుకు దాచారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ కూడా భారత్ నుంచి పత్తి దిగుమతులను నిలిపివేసే సంకేతాలు ఇస్తోందని, తద్వారా రైతులకు నష్టం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దూరదృష్టి గల ప్రభుత్వం అయితే పత్తి రైతులు, టెక్స్‌టైల్ ఎగుమతిదారుల ప్రయోజనాలను కాపాడేలా ఒప్పందం చేసుకునేదని రాహుల్ అన్నారు. "భారత్‌లోని టెక్స్‌టైల్ రంగం 5 కోట్ల కుటుంబాలకు ఉపాధినిస్తోంది. నరేంద్ర మోదీ అమెరికాతో చేసుకున్న ఒప్పందం భారత టెక్స్‌టైల్ రంగాన్ని అంతం చేస్తుంది. ఈ విషయం నరేంద్ర మోదీకి, మొత్తం భారతదేశానికి తెలుసు. అదే నేను పార్లమెంటులో చెప్పాను. బంగ్లాదేశ్‌కు 0% పన్ను, భారత్‌కు 18% పన్ను విధిస్తున్నారు. అందువల్ల భారత టెక్స్‌టైల్ పరిశ్రమను బంగ్లాదేశ్ టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతీస్తుంది. మనకు కూడా ఆ రాయితీ కావాలంటే అమెరికా నుంచి పత్తిని దిగుమతి చేసుకోవాలని కేంద్రమంత్రి ఒకరు చెప్పారు. కానీ అసలు నిజం ఏమిటంటే మన పత్తి బంగ్లాదేశ్‌కు వెళ్తుంది. మన పత్తి ద్వారానే భారత్‌లో టెక్స్‌టైల్ మిల్లులు నడుస్తున్నాయి.




ఒకవేళ మనం బంగ్లాదేశ్ లాగా అమెరికా పత్తిపై ఆధారపడితే మన దేశంలో పత్తి రైతులు, వస్త్ర పరిశ్రమ నాశనమైపోతాయి. ఒకవేళ మనం అమెరికా పత్తిని దిగుమతి చేసుకోకపోతే మన టెక్స్‌టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. ఇదే అసలు నిజం. పీయూష్ గోయల్ అబద్ధాలు చెప్పవద్దు. అందుకే 'సరెండర్' అంటున్నాను. ఎందుకంటే ఈ ఒప్పందం వల్ల పత్తి రైతు నష్టపోతాడు."– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతమోదీ ప్రభుత్వం పత్తి, వస్త్ర రంగాలకు నష్టం కలిగించింది!ఒకవేళ మోదీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాల కోసం ఆలోచించి ఉంటే పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారుల శ్రేయస్సును రక్షించే విధంగా చర్చలు జరిపి ఉండేదని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. మోదీ, ఆయన ప్రభుత్వం కలిసి రెండు రంగాలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపించారు. ఈ ఒప్పందం కారణంగా పత్తి, వస్త్ర పరిశ్రమ రంగాలపై ఆధాం˘పడి ఉన్న కోట్లాది మంది భారతీయుల కుటుంబాలను నిరు ద్యోగం, ఆర్థిక సంక్షోభం అనే గొయ్యిలోకి నెట్టివేశారని రాహుల్? గాంధీ విమర్శించారు. భారత్– అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం!గత వారం భారత్?–అమెరికా మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పం దం కుదిరింది. అయితే, ఈ ఒప్పందంలో యూఎస్ పారిశ్రామిక వస్తువులు, విస్తృత శ్రేణి ఆహార, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తొలగించడం లేదా తగ్గించడం వంటివి ఆ ఒప్పందంలో ఉన్నాయి. వీటిలో పశుగ్రాసం కోసం ఎర్ర జొన్న, చెట్ల గింజలు, తాజా ప్రాసెస్ చేసిన పండ్లు, సోయాబీన్ నూనె, వైన్, స్పిరిట్స్, అదనపు ఉత్పత్తులు ఉన్నాయి. ప్రతిగా, యునైటెడ్ స్టేట్స్ వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ, చేతివృత్తుల ఉత్పత్తులు వంటి ఎంపిక చేసిన భారతీయ వస్తువులపై 18 శాతం సుంకాలను వర్తింపజేయనుంది. అయితే ఒప్పందం పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత, జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి వస్తువులపై అమెరికా విధించిన సుంకాలు తొలగిపోనున్నాయి.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు కమాండోల మృతి



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ లోని ధమ్‌తారి జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం జిల్లాలోని ఖ్రి బైపాస్‌పై ఆగి ఉన్న ట్రక్కును.. కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టడంతో నలుగురు కమాండోలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. నలుగురు కమాండోలు ఒకేసారి మృతి చెందడంతో రాష్ట్ర వ్యాప్తంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ధమ్‌తారి జిల్లాలోని ఖ్రి బైపాస్‌పై ఆగి ఉన్న ఒక ట్రక్కును కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సెలవు మంజూరు చేసిన తర్వాత కమాండోలు జగదల్‌పూర్ నుంచి రాయ్‌పూర్‌కు వెళ్తుండగా.. ముందు వెళ్తున్న ట్రక్కును వారి కారు వెనుక వైపు బలంగా ఢీకొట్టింది. మృతులు ముఖేష్ కుమార్, ఉమేంద్ర సింగ్, రాజ్ కుమార్ గౌర్, డ్రైవర్ హీరాలాల్ నగర్‌గా గుర్తించారు. మరో కమాండో అభిమాన్ రాయ్‌గా గుర్తించారు.

# ఈశాన్యంలో చారిత్రక ఘట్టం- తొలి 'ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ'- హైవేపై దిగిన మోదీ విమానం


: ఈశాన్య రాష్ట్రం అసోం చారిత్రక ఘట్టానికి సాక్షిగా నిలిచింది. అసోంలో ఏర్పాటు చేసిన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటిలీ)ను శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. దిబ్రూగడ్‌లోని మొరాన్ బైపాస్ వద్ద తీర్చిదిద్దిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై సీ130జే విమానంలో మోదీ ల్యాండయ్యారు. తొలుత చబువా ఎయిర్‌ఫీల్డ్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడ సీ 130 జే విమానం ఎక్కి మొరాన్ బైపాస్ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిలో దిగారు. అదే ఈఎల్?ఎఫ్?పై ఆధునిక యుద్ధ విమానాలైన రఫేల్, సుఖోయ్–30, హెలికాప్టర్ల విన్యాసాలను ఆయన తిలకించారు. దాదాపు 40 నిమిషాలు పాటు ఈ విన్యాసాలు జరిగాయి. అంతకుముందే ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ గురించి ప్రధాని మోదీ తన ఎక్స్? ఖాతాలో పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఈఎల్ఎఫ్ కీలకమని పేర్కొన్నారు. ఈఎల్ఎఫ్‌ప్రత్యేకత ఇదేచైనా సరిహద్దులకు సమీపంలో దేశ రక్షణకు ఈ ఈఎల్?ఎఫ్ కీలకం కానుంది. 4.2 కిలోమీటర్ల పొడవైన ఈ హైవే కోసం దాదాపు 100 కోట్లు ఖర్చు చేశారు. అత్యవసర సమయాల్లో సైనిక, పౌర విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం భారత వైమానిక దళం(ఐఏఎఫ్) సమన్వయంతో ఈ ఈఎల్?ఎఫ్?ను ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు. దీని వల్ల సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు జరిగినప్పుడు భారత వాయుసేన వేగంగా స్పందించేందుకు అవకాశం ఉంటుంది. 40 టన్నుల వరకు యుద్ధ విమానాలను, 74 టన్నుల గరిష్ఠ టేకాఫ్? బరువు గల రవాణా విమానాలను నిర్వహించగలదు. టేకాఫ్, ల్యాండింగ్?కు అనుకూలంగా దీనిని రూపొందించారు. ఇప్పటికే పశ్చిమ, ఉత్తర, మధ్య భారత్‌లో ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి. రూ. 5,450 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను కూడా




ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇవి ఈశాన్య ప్రాంతంలో కనెక్టివిటీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉన్న విద్య వంటి అంశాలను బలోపేతం చేసే లక్ష్యంగా ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం బ్రహ్మపుత్ర నదిపై వంతెనను, ఈశాన్య ప్రాంతానికి డేటా సెంటర్ సహా అసోంలోని పలు ప్రాజెక్టులను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించనున్నారు. గోహుపూర్–నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా–మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ–అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బ్రహ్మపుత్రపై దాదాపు రూ. 3, 030 కోట్ల వ్యవయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రధాని ప్రారంభిస్తారు. 2019 ఫిబ్రవరి 9న ఈ వంతెనకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అలాగే పీఎం–ఈబస్సు సేవా కింద 225 ఎలక్ట్రిక్ బస్సులను కూడా ప్రారంభిం చనున్నారు. మోదీ మణిపుర్ వెళ్లాలని టికెట బుక్ చేసిన కాంగ్రెస్‌రోవైపు ప్రధాని మోదీ అసోం పర్యటనపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ఉద్రికత్తలు జరుగుతున్న మణిపుర్?లో కాకుంకడా మోదీ అసోం పర్యటించడాన్ని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విమర్శించారు. అసోం నుంచి మణిపుర్?కు కేవలం గంటలో వెళ్లొచ్చని అన్నారు. మణిపుర్‌కు వెళ్లాలని, ప్రధాని హామీ ఇస్తే ప్రజలు నిర్భయంగా ఉంటారని తెలిపారు. తాము ప్రధానికి విమానం టికెట్ కూడా బుక్? చేశామని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. '2023 నుంచి మణిపుర్?లో అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. ఆదివారం జరిగిన దాడులతో ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. మీరు ఈ రోజు అసోంలోనే ఉన్నారు. మణిపుర్? వెళ్లడానికి వీలుగా గువాహటి విమానాశ్రయం నుంచి ఇంఫాల్‌కు విమానం టికెట్ బుక్ చేశాం. మీ ఫోన్ నంబర్ నా దగ్గర లేకపోవడం వల్ల విమాన టికెట్?ను సోషల్? మీడియా షేర్ చేస్తున్నా. దయచేసి దానిని ఉపయోగించుకుని మణిపుర్ వెళ్లండి' అని పవన్ ఖేడా టికెట్?ను పోస్ట్ చేశారు. దీనిపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.

# కార్గో లారీని ఢీకొట్టిన కారు.. మహిళతో సహా ఐదుగురు మృతి

**జైపూర్:** కార్గో లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ కారులోని మహిళతో సహా ఐదుగురు మరణించారు. కారు డ్రైవర్ నిద్రలో జోగడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాజస్థాన్‌లోని జైపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌కు చెందిన ఒక కుటుంబం తీర్థయాత్ర కోసం కారులో బయలుదేరింది. ఫిబ్రవరి 13న ఉజ్జయినీలోని మహాకాళేశ్వర్ ఆలయాన్ని వారు దర్శించారు. ఆ



తర్వాత రాజస్థాన్‌లోని ఖాతు శ్యామ్ జీ ఆలయానికి కారులో ప్రయాణమయ్యారు. కాగా, శనివారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో కోట––జైపూర్ జాతీయ రహదారి 52పై ముందు వెళ్తున్న కార్గో లారీని ఆ కారు వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక వ్యక్తి చనిపోయాడు. మరోవైపు మృతులను రేష్మా శ్రీవాస్తవ, పియూష్ రాయ్, రాహుల్ రాజక్, షాను, డ్రైవర్ అనురాగ్‌గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌కు చెందిన నివాసితులని తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు సమాచారం ఇచ్చారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ నిద్రలోకి జారుకోవడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నదని పోలీస్ అధికారి తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# ఒక్క రూపాయి డాక్టర్- వైద్యంతో పాటు ఖరీదైన టెస్టులు కూడా రూ.1కే

**ఒడిశా :** సహజంగా బీపీ, షుగర్ వంటి వైద్య పరీక్షలు చేయించుకుంటేనే రూ. వేలల్లో ఖర్చు అవుతుంది. ఆ ఖర్చుకు భయపడే చాలా మంది టెస్టులు చేయించుకునేందుకు సంకోచిస్తుంటారు. అలాంటిది ఒడిశాకు చేందిన డాక్టర్ శంకర్ రామ్‌చందాని కేవలం ఒక్క రూపాయి ఫీజుతో పేదలకు ఆరోగ్య పరీక్షలతో పాటు వైద్య సేవలు కూడా అందిస్తున్నారు. స్థానికంగా రూపాయి డాక్టర్‌గా పేరొందిన డాక్టర్ శంకర్ రామ్‌చందాని గురించి ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం. రూ. 1కే ఖరీదైన పరీక్షలుడాక్టర్ శంకర్ రామ్‌చందాని క్లినిక్‌లో స్పైరోమెట్రీ, బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలను కూడా కేవలం రూ. 1కే అందిస్తున్నారు. సాధారణంగా బయట ల్యాబ్‌లలో ఈ పరీక్షల కోసం ఒక్కోటి రూ. 1000 వరకు ఖర్చవుతుంది. కానీ డాక్టర్ శంకర్ రామ్‌చందాని క్లినిక్‌లో అవే పరీక్షలు అతి తక్కువ ధరలో కేవలం ఒక్క రూపాయికే చేస్తున్నారు. ఇప్పటికే రూ. 1కే జుజ+, నెబ్యులైజర్ సేవలు, అవసరమైన మందులు అందిస్తున్న ఆయన, ఇటీవల ఆ జాబితాలో ఈ రెండు ఖరీదైన పరీక్షలను కూడా చేర్చారు. తద్వారా ఎక్కువ మంది రోగులకు ఆర్థిక భారం కాకుండా చూస్తున్నారు. బుర్లాలోని భీమ్‌సర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో డాక్టర్ శంకర్ రామ్ చందాని అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు ముగిసిన తర్వాత విశ్రాంతి తీసుకోకుండా పేదలు, వికలాంగులు, మహిళా రోగులకు రూ. 1కే వైద్యం చేస్తున్నారు. 2016 నుంచి భీమ్‌సర్‌లో పనిచేస్తున్న ఆయన, తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బుర్లా మార్కెట్



ఏరియాలో 'లాజ్వంతి వన్ రూపీ క్లినిక్' పేరుతో ప్రారంభించారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి స్పైరోమెట్రీ, దీవీణ యంత్రాలను కొనుగోలు చేసి తన వద్దకు వచ్చి రోగులకు రూ. 1కే పరీక్షలు చేస్తూ ఔదార్యతను చాటుతున్నారు. క్క రూపాయి క్లినిక్ వెనుక కథతన బాల్యంలో ఎదురైన ఆర్థిక ఇబ్బందులే ఈ సేవకు ప్రేరణగా నిలిచాయని డాక్టర్ రామ్‌చందాని చెప్పారు. తన తండ్రి, తాత క్యాన్సర్ బారినప్పుడు ఎదురైన ఇబ్బందులు అయన్ను తీవ్రంగా కలిచివేశాయి. చిన్నప్పుడు ఆయన కడు పేదరికాన్ని చూశారు. ఆయన తండ్రి బ్రహ్మానంద్ ఒక చిన్న స్టేషనరీ షాపు నడుపుతూ 32 మంది సభ్యులున్న ఉమ్మడి కుటుంబాన్ని పోషించేవా రు. వైద్య ఖర్చుల వల్ల కుటుంబం ఆర్థికంగా పడిన ఇబ్బందులను చూశారు. నాడు వైద్యం కోసం పడిన ఆర్థిక ఆయనలో కసిని పెంచాయి. అప్పటి నుంచే పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సంకల్పించారు. కోవిడ్ అనంతరం తల్లిదండ్రుల కల నెరవేర్చాలని భావించి 'ఒక్క రూపాయి క్లినిక్'ను ప్రారంభించారు. ఇప్పుడు ఊపిరితిత్తుల, ఎముకల వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించేలా ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేశారుసాయంత్రం 6 నుంచి 9 వరకు సేవలురామ్?చందాని క్లినిక్?లో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పేద రోగులు కేవలం రూ. 1కే ఈ పరీక్షలను చేయించుకోవచ్చు. దీంతో వ్యాధులను తొలిదశలోనే గుర్తించి మందులతో నియంత్రించుకునే అవకాశం లభిస్తోంది. డాక్టర్ రామ్‌చందాని భార్య ఫీజుతో వేలాది మందికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్న ఈ వైద్యుడి సేవలు రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి 2023లో ఒడిశా సిటిజన్ అవార్డు దక్కింది.

# త్రిషను వదిలిపెట్టి ఇల్లు చక్కదిద్దుకో విజయ్‌పై బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు



**తమిళగ :** వెట్రి కజగం () అధినేత విజయ్‌ను లక్ష్యంగా చేసుకుని బీజేపీ నేత నైనార్ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలు తమిళ రాజకీయాల్లో ప్రస్తుతం పెను దుమారం రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ప్రధాన పోటీ తన పార్టీకి, డీఎంకేకు మధ్యే ఉంటుందని, బీజేపీ వంటి పార్టీలు రేసులో లేవని విజయ్ చేసిన వ్యాఖ్యలపై నాగేంద్రన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్రమంలో ఆయన విజయ్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ, విజయ్ ముందు తన ఇల్లు దాటి బయటకు రావాలని, నటి త్రిష)తో ఉన్న అనుబంధం నుంచి బయటపడితేనే ఆయనకు రాజకీయ వాస్తవాలు తెలుస్తాయని సంచలన చేశారు. విజయ్‌కు రాజకీయాల పట్ల కనీస అవగాహన లేదని, ఆయన కేవలం సినిమాల్లో డ్యాన్సులు వేసుకోవడానికే పరిమితమని ఎద్దేవా చేసిన నాగేంద్రన్, రాజకీయాల్లోకి వచ్చే ముందు తన కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. రాజకీయ విమర్శలు చేయాల్సింది పోయి, ఒక నటుడి వ్యక్తిగత జీవితంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని విజయ్ అభిమానులు మరియు టీవీకే శ్రేణులు సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమిళనాట పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది.


Edited,Printed,Published and Owend by Mare Chinnababu , Printed at sravanthi prienters , rtc crass road ,Hyderabad-500001. Published at Plat no : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500001, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthpatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111,